# 7

# దేవుని ప్రేమకు బంధీలం

## 2 కొరింథీయులకు 5:11-27

"కావున మేము క్రీస్తుకు రాయబారులము ..." (5:20).

"అందరికొరకు ఒకడు మృతిపొందెను" (5:14) అనే మాట కొరింథీయులు ముందుగానే వినియున్నారు. యేసు క్రీస్తును గూర్చి మొదట విన్న మాటలకు ఈ మాటలతో ఎంతో పొందికయుంది (పోల్చు 1 కొరింథీయులకు 15:3). పౌలు కొరింథీ సంఘాన్ని దర్శించినప్పుడు ఈ సంక్షిప్త సందేశం యేసు క్రీస్తుకు వారు విధేయులవునట్లు చేసింది. పౌలు తన మిషనెరీ ప్రయాణంలో ఎక్కడికి వెళ్ళినప్పటికీ అతని సందేశమిదే: "అందరికొరకు ఒకడు మృతిపొందెను," లేదా "మన పాపములకొరకు క్రీస్తు మరణించెను." క్రైస్తవ్యం కథావస్తువు ఈ మాటల్లో సంగ్రహపర్చబడియుంది.

ఒకవేళ కొరింథీయులు గతంలో ఈ సందేశాన్ని ఎన్నోమార్లు వినియున్నారు గదా, అలాంటప్పుడు పౌలు మరలా 5:14లో ఈ సందేశ ప్రస్తావన ఎత్తడం ఎందుకు అని మనం అడగవచ్చు. పౌలు తన పనిని తాను సమర్థించుకోవడంలో ఇంకా సగంలోనేవున్నాడు. వాస్తవానికి 2:14–7:4వరకు ఉన్న భాగం, తన విమర్శకులు తనను క్రీస్తుయొక్క నిజమైన సేవకుడు కాదు అని విమర్శిస్తున్నప్పుడు వారినెదుర్కొనుటకు అతడుపయోగించిన వివరణతో నిండుకొనియుంది. అకస్మాత్తుగా, 5:14లో, ప్రతి క్రైస్తవునికి క్రైస్తవురాలకు కంఠస్థం అయిన "అందరికొరకు ఒకడు మృతిబొందెను" అనే మాటను పౌలు వాడుచున్నాడు. ఈ సందేశం ద్వారా కొరింథీయులకు మరలామరలా గుర్తుచేయడంతోనే మానుకోవడంలేదు. తర్వాత క్రొత్త మాటలతో 5:15–19లో తన సందేశాన్ని సంక్షిప్తపర్చుచున్నాడు. "క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు" అనే 5:18లోని మాటలు బహుశా క్రొత్త నిబంధనలో యింత భావగర్భితమైన శక్తివంతమైన క్రైస్తవ వాగ్మూలం యింతకంటె మరేదివుండదు. బహుశా కొరింథీయులకు ఈ మాటలు కంఠస్థం అయినవే. ఈ మాటలను ఆరాధనలో స్థానిక సంఘం వాటిని బలంగా ఉచ్చరిస్తునట్టు మనం ఊహించగలం. ఏ క్రైస్తవుణ్ణయినా మీరు నమ్మేది ఏంటో ఒకే మాటలో సంక్షిప్తంగా చెప్పుమని అడిగితే, "దేవుడు క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు" లేదా "మన పాపములకొరకు క్రీస్తు మరణించెను" అని అంటారు. ఇంకా వారు 5:21 ప్రకారం "మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను" అని కూడ వారు బదులిచ్చి ఉండెవారు. ఈ సందర్భంలో యితరులు ఎవరు నిజమైన క్రైస్తవులు అనే వాగ్వాదం చేస్తారు అని, పౌలయితే తన బరువైన యుద్ధాయుధాలతో ఆత్మీయతతో ఎదుర్కొంటున్నాడు.

## కాబట్టి మీరు ప్రత్యుత్తరమిచ్చుటకు
## (5:11, 12)

"ఎవరు నిజమైన క్రైస్తవుడు?" అనే ప్రశ్నకు ఈ విశ్వాసపు సంక్షిప్త వివరణలు ఎలా ఎదుర్కొంటున్నాయి. క్రైస్తవ విశ్వాసమంటే ఏంటి అనే దానిపై కొందరు వారివారి అభిప్రాయాలతో వస్తున్నందున కొరింథీయులకు కొంత ఆందోళన అలజడి కలిగింది, చివరకు అసలు దేన్ని నమ్మాలో ఏది నమ్మకూడదో అన్న భావం కూడ కలుగకపోలేదు ఎందుచేతనంటే, మేముకూడ నిజమైన క్రీస్తు సేవకులమేనంటూ వారివారి ఎదురు ఋజువులు చెప్పుకోవడం వారు వింటున్నారు కాబట్టి. కొందరు "ఒకరితో ఒకరు సరిచూచుకొనుట" జరుగుతుంది (10:12) మరియు కొందరు వారి బాహ్య రూపాన్ని చూచి తీర్పు తీర్చుచున్నారు (5:12). క్రీస్తుయొక్క నిజమైన సేవకుడు అంటే వారివారి బహిరంగ శక్తి ప్రభావాలు ప్రదర్శించగలరు అనే విషయం నిజం ఎందుకంటే వారిని యిట్టే గుర్తించడానికి మాకు ఆత్మీయ వరమున్నది అని వారు రూఢిగా చెబుతున్నారు. అలాంటప్పుడు ఎవరి గుర్తింపు పొందలేని పౌలు తన ఆత్మీయ శక్తి సామర్థ్యాలు ప్రదర్శించుకోలేని స్థితిలో యున్నాడు! తాను "లోకరీతివాడని" "ఆత్మీయత" లేనివాడని లోకం దుమ్మెత్తిపోస్తుంటే, ఆ విమర్శల నెదుర్కోడానికే పౌలుకు సమయమంతా వృథా అవుతుంది (1:17; 5:16; 10:3, 4).

ఏదో కేవలం తన గౌరవ ప్రతిష్ఠలు నిలబెట్టుకోవడం కోసం పౌలు తన విమర్శకులను ఎదుర్కొవడంలేదు. కాని ఒకవేళ కొరింథీయులకు జవాబుదొరకనట్టయితే వారు మార్గం తప్పిపోతారేమో అనేది అతని ఉద్దేశం. సంఘం అంతటకి తెల్పగలిగేది, సంఘం అంతా అర్థం చేసుకొనగల్గేది "మేము దేవునికి ప్రత్యక్షపరచబడిన వారము," అంతేకాదు "... మీ మనస్సాక్షులకు కూడ ప్రత్యక్షపరచబడి యున్నామని" నమ్ముచున్నాము అంటున్నాడు పౌలు (5:11). ఇంకా ఏమంటున్నాడంటే, "మమ్మును మేమే మీ యెదుట తిరిగి మెప్పించుకొనుట లేదుగాని, హృదయమునందు అతిశయపడక పై రూపమునందే అతిశయపడువారికి ప్రత్యుత్తరమిచ్చుటకు మీకు ఆధారము కలుగవలెనని మా విషయమై మీకు అతిశయ కారణము కలగించుచున్నాము" (5:12). ఏ సంఘమైన సరైన తర్ఫీదు నడిపింపులేని సంఘమైనట్లయితే ఎగసి వచ్చే కొత్త కొత్త క్రైస్తవ విశ్వాస సిద్ధాంతాలను ఎదుర్కోలేని సంఘంగా మిగిలి పోతుంది. సరైన జవాబులు, వివరణలు లేనట్లయితే అసలు క్రైస్తవ చిహ్నాలంటే ఏమిటో క్రైస్తవుడు గ్రహించలేడు.

సంఘంలో కష్టమైన ప్రశ్నలకు పరిస్కారముగా పౌలు యిచ్చిన వివరణాత్మకమైన జవాబు కంటె మించినవి లేవు. క్లిష్టమైన ప్రశ్నలకు జవాబులు పౌలులాగ చెప్పగలిగే ఆవశ్యకతకూడ లేదు. "ఒకడు అందరికోసం మరణించెను" అన్న సందేశాన్ని కొరింథీ సంఘం అనేక మార్లు విన్నప్పటికి యింకా ఏదో అసలైన అవసరమైన సందేశాన్ని వినే అవసరంవుందంటూ ఎదురు చూస్తుంది. ఎంతో వివాదాస్పదమైన ప్రశ్నకు జవాబివ్వడానికి పౌలు అనుసరిస్తున్న విధానం చూస్తే మనకు ఎంతో ఆశ్చర్యమవుతుంది. మనమంతా అనుసరణీయమైన ముక్కు సూటిగా విషయాలు గ్రహించాలి అన్న మన మనస్తత్వానికి ఏది "నిజం" అనే దానికంటే ఏది "క్రియాశీలమైనది," లేక ఫలితాల్విగలదో దానిని అది తెలుసుకోవాలని ఆశిస్తున్నాం. ఇంకా ముందుకెళ్ళి చెప్పాలంటే, మన మనస్సంతా క్రొత్త వాటిమీదే లగ్నమై ఉందిగాని ఆ పాత

సందేశాలు మరలా మరలా ఎత్తకుండ ప్రక్కకు పెట్టే స్వభావం మనది. కాని పౌలయితే ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆ పాత సందేశాన్నే బహిరంగ పరుస్తున్నాడు. ఎందుకంటె, అసలైన క్రైస్తవుని చిహ్నం ఏంటో అదే నిర్ణయిస్తు వివరిస్తుంది కాబట్టి. ఈ సందర్భంలో యుద్ధానికి కావలసిన యుద్ధోపకరణాలు, ఒకరు అందరికొరకు మరణించాడు అన్న కథయే.

రిచ్చర్డ్ నెయూహాస్ అనే వ్యక్తి తాను రచించిన సేవకు స్వేచ్ఛా అనే గ్రంథంలో యిలా వ్రాస్తున్నాడు, "అమెరికాలోని 3,000 స్థానిక సంఘాలు ఏదో ఒకరకమైన పరిచర్యలో నిమగ్నమైయున్నాయి."[1] ఈ రకరకాల విధాలైన సేవాకార్యక్రమాల్లో కొన్ని దేవుని ప్రజలకెంతో తగినవి, కొన్ని తగనివి. సంఘ నాయకులు అనేక ప్రత్యామ్నాయ కార్యక్రమాలను చూస్తున్నప్పుడు అసలు క్రీస్తు ఉద్దేశాన్ని నెరవేర్చే కార్యక్రమాలు ఏవి అని నిర్ణయించగలరా? మరి కుంటుంబ జీవనం పై కార్యక్రమాలు, లేదా సమస్యల్లో చిక్కుకున్న ప్రజలకు సలహాలందించే కార్యక్రమాలు లేదా వినూత్న పథకాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్ణయించగల్గడానికి మార్గాలు చూపేవిగా ఉన్నాయా? అతి కీలకమైన కథాంశాన్ని అందించడానికి సంఘానికి కావలసిన సహాయక వనరులు లేనట్టయితే అది తీరుతెన్నులు లేని సంఘంగా పరిగణించబడుతుంది.

## ఆ కథ మన కథే (5:13-15)

క్రైస్తవుని యొక్క చిహ్నం అనేది ఏదో సరైన మాటలు పలకడం కాదు. ఎంతో సరైన మాటలు అనబడేవి చివరకు అర్థరహితమైన పదజాలంగానే మిగిలిపోయే అవకాశంవుంది. 5:13, 14లో, "అందరికొరకు ఒకరు మరణించెను" అనే మాటలు అతనికి అర్థరహితమైనవి కానేకావని పౌలు తెలుపుచున్నాడు. అతని పై రూపాన్ని చూచి తన పని పనికిమాలిందని వారికి సంతృప్తి నివ్వనిదని తనను విమర్శించే విమర్శకులను ఎదుర్కొడానికి "అందరికొరకు ఒకడు మరణించెను" అన్న మాటలు తన జీవితాన్నెంత ధన్యమయం చేశాయో అంటూ గొప్పగా సమర్థించుకుంటున్నాడు. "ఏలయనగా మేము వెఱ్ఱివారమైతిమా దేవుని నిమిత్తమే; స్వస్థబుద్ధిగలవారమైతిమా మీ నిమిత్తమే" (5:13) అని పౌలు అంటున్నందున అతని పనికి ఆధారమైన సూత్రాలేమిటో అన్న విషయం మనలను యిట్టే అరికట్టుకొంటుంది. అతన్నీ అందరు "స్వస్థబుద్ధిగలవాడు" అని అంటున్నందున పౌలు తాను ఏ ఏ మౌలిక సూత్రాలపై ఆధారపడి పనిచేస్తున్నాడోనన్న విషయాన్ని రూఢి పరచుకున్నాడు, అంటే తానేమి వెఱ్ఱివాడు కానని నిరూపించుకున్నాడు. పౌలు యొక్క జవాబు ఎలావుందంటే "నేను వెఱ్ఱివాడినా యిది నాకు దేవునికి మధ్య మాత్రమే." ఏదో నా పేరు ప్రతిష్ఠలకోసం నేను సాధించిన విషయాలను అందరి ముందు బాహాటముగా ప్రదర్శించుకోవడం లేదు. పౌలు తన ఒక్కని గొప్పతనాన్ని కోరుకోవడం లేదు తను చేసే సేవ "దేవునికి" మరియు "ఇతరులకు." ఇక్కడ దేవుని సేవకుని చిహ్నం ఏమంటే తన అహాన్ని చంపుకోవడం, సామర్థ్యాన్ని ప్రక్కకు నెట్టివేయడం.

పౌలు తన నాగరికతను మన నాగరికతను ప్రక్కకు త్రోసివేయడానికి అతనికేది దోహదం చేసింది? 5:14లో జవాబు యిస్తున్నాడు: "క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది." ఇక్కడ బలవంతము *synechei* (సైనెచి) ఈ మాట ఎంతో భావగర్భితంగా వుంది. దీని అర్థం "ఆధీనంలోకి తీసుకోవడం" లేక "ఆకట్టుకోవడం." ఒక శక్తివంతమైన అధికారం ఖైదీని తన ఆధీనంలోకి తీసుకోవడం అని అర్థం. ఇక పౌలు క్రీస్తు ప్రేమ చేత "పట్టబడినాడు" మరియు "ఆధీనంలో" ఉన్నాడు. అతని ప్రవర్తన అందరిలాగ లేదు.

ఎందుచేతనంటే, అతను ఆ బలమైన ప్రేమచేత బంధీకృతుడైయున్నాడు. ఆ ప్రేమ అతని బలవంతపెడుతుంది కాబట్టి అతను నిస్వార్థమైన ప్రేమతో వ్యవహరిస్తున్నాడు.

ప్రతిసారి పౌలు ఆ బలవంతమైన ప్రేమగూర్చే మాటలాడుచున్నాడు: “అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను” (రోమీయులకు 5:8). “క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపువాడెవడు?” (రోమీయులకు 8:35). ఆ ప్రేమ తనను ప్రేమించింది అని వ్యక్తిగత అనుభవంలో గ్రహించాడు. అదే అతని సేవా పరిచర్యను రూపకల్పన చేసింది.

తనను అదుపు ఆజ్ఞల్లోవుంచుకున్న ప్రేమను గూర్చి పౌలు జ్ఞాపకానికి తెచ్చుకున్నట్లయితే అతనికి సిలువ ఒక్కటే గుర్తొస్తుంది. ఎందుకో అనేది యిప్పుడు మనకు అర్థమవుతుంది. నిజమైన, అబద్ధికులైన సేవకులను గూర్చిన చర్చ గనుక వస్తే అతను “అందరికొరకు ఒకడు మరణించెను” అన్న ఒక్క మాటనే గుర్తు చేసుకుంటున్నాడు. ఇదేమి అర్థం లేని పదజాలం కాదు, యేసు క్రీస్తు సామర్థ్యానికి స్వస్థి చెపుతున్నాడు కాబట్టి, క్రైస్తవ జీవితమనేది ప్రతిదినం నిస్వార్థ ప్రేమతో ముందుకు సాగడం జరుగవలెను. ఈ విశ్వాసం మొత్తానికి మధ్యలో ఈ కొద్దిపాటి మాటలున్నాయి, ఆయన మన పాపాల “కోసం” (1 కొరింథీయులకు 15:3) మరియు “దేవుడు లేనివారికొరకు” (రోమీయులకు 5:6) “మరణించాడు.”

యేసు నిస్వార్థపరుడు గనుక అయితే మరి క్రైస్తవుని యొక్క చిహ్నమేమిటి? దీనికి పౌలు యొక్క జవాబేమిటంటే, “... అందరికొరకు ఒకడు మృతిపొందెను గనుక అందరును మృతిపొందిరనియు, జీవించువారికమీదట తమకొరకు కాక, తమ నిమిత్తము మృతిపొంది తిరిగి లేచినవానికొరకే జీవించుటకు ఆయన అందరికొరకు మృతిపొందెననియు నిశ్చయించుకొనుచున్నాము” (5:14, 15). కాబట్టి క్రైస్తవుని యొక్క చిహ్నం ఏమంటే, వారు కేవలం తమ గొప్ప కోసం, తాము సాధించిన విషయాల గురించి పొంగిపోవడం, వారి పేరు ప్రతిష్ఠలకోసం జీవించరు. క్రీస్తుకు సంబంధించినవారు వారికొరకు వారు జీవించక యితరులకొరకు జీవించేవారిగా గుర్తించబడతారు.

కొరింథీ సంఘంలో పౌలు యొక్క “సంభాషణ” గనుక మనం వింటుంటే మనయొక్క అసలైన విలువలేంటో అన్న దాని గురించి క్రొత్త ప్రశ్నలు వేయడానికి మొదలు పెడతాం. ఎన్నిసార్లు మనం తిరిగి వచ్చి ఆ మొదటి మాటనే “అందరికోసం ఒకరు మరణించాడు” అనే మాట ద్వారా మన మార్గాన్ని వెతుక్కోడానికి నిర్ణయించుకొంటాం? “తమకొరకే జీవించడం లేదు” అన్న వార్నే మన నాయకులుగా ఉండడానికి కోరుకుంటున్నామా? కొరింథీయుల్లాగ ఏదైతే మన గమనాన్ని ఆకట్టుకుంటుందో దాని వైపుకు ఆకర్షింపబడడానికి శోధింపబడుచున్నామా? కొంతమందికైతే, బాహ్యానికి కనిపించే విజయాలు విశ్వసనీయ సంఘము యొక్క చిహ్నం. మనలను ఏదో ఒక పటం మీద కెక్కించే సేవాకార్యక్రమాలనే మనం ఎంపిక చేసికొని యుండవచ్చును. ఏదియెలాగున్నా మనం గనుక యేసు చూపిన మాదిరిని అనుసరిస్తూ మార్గాన్ని వెతుక్కోడానికి ప్రయత్నించినట్లయితే, ఆయన మార్గంలో “బంధీకృతులమవుతాం.” “క్రీస్తు మనలను విజయవంతులుగా” వుండడానికి పిలవడంలేదుగాని మనలను నమ్మకస్తులుగా ఉండాలని కోరుకుంటున్నాడు అని వెనీర్ ఎలర్‌గారు అన్న మాటలో ఎలాంటి అతిశయోక్తిలేదు.[2]

# దేవుని నూతన లోకం

# (5:16, 17)

మనం మన విశ్వాస ప్రమాణాన్ని వారం తర్వాత వారం వల్లిస్తూవుండి కూడా ఆ మాటల వల్ల మన జీవితాల్లో ఏలాంటి ప్రభావం లేకుండ జీవిస్తూవుండవచ్చు. ఈ సందర్భంగా; ఒక సాయంత్రపు కూడికలో బోధకుడు ప్రసంగం చేస్తున్నప్పుడు సభికులలోనుండి ఒక వ్యక్తి దిగ్గున లేచి "ఐతే ఏంటి?" అని అరచాడట. ఇక ఆ ప్రశ్న అటు బోధకుల్లోను యిటు సభలోను కలవరం కలిగించింది, అందరికి అదొక అసందర్భ వాక్యంగా అనిపించింది. కాని నాకైతే యిది అంటే "ఐతే ఏంటి?" అనే మాట భావ్యంగానే అనిపిస్తుంది, ఎందుకనగా, అది మన జీవితంలో మార్పును తెస్తుంది. ఇక్కడ సిలువ కథ లేకుండా మన పరిచర్య ఒకవేళ "ఎప్పుడులాగానే" కొనసాగితే కొనసాగవచ్చునేమో. పౌలు ఇక్కడ "కావున" అంటు 5:16, 17ల్లో వాక్యాన్ని మొదలు పెడుతున్నాడు. అంటే, కేవలం "అందరికొరకు ఒకడు మృతిపొందెను" అనే మాట మరలా అనడానికి పౌలు యిష్టపడడం లేదు. ఆ కథ అతని పరిచర్య పై చెరగని ముద్రవేసింది అని మనం 5:16, 17 వచనాలు పూర్తిగా చదివితే అర్థమవుతుంది.

పైనుదహరించబడిన 5:16, 17 వచనాల ప్రకారం చూస్తే సిలువ వేయబడుట అనేది మానవారీత్య అవివేకమైనవిగా కనబడవచ్చు – అలా కనబడ్డ పౌలు జీవితంలోనైతే గొప్ప మార్పు కలిగించి ఒక నూతన దృక్పథంతో లోకంవైపు చూడ్డానికి దోహదం చేసింది. "ఇకమీదట" అనే మాట అనడంలో అతనిలో క్రీస్తు ద్వారా తనకు సంప్రాప్తించిన నూతనమైన మార్పును గూర్చి తెలుపుతుంది (అంటే యిక్కడ) మానవతా రీత్య జరిగే మార్పు గురించి పౌలు మాట్లాడడం లేదు (*kata sarka*; NEB). సిలువ అనగా ఇహలోక ప్రమాణాలకు అంతమని, ఎందుచేతనంటే యేసు క్రీస్తు ద్వారా నూతన దృక్పథంతో లోకమును క్రీస్తును చూడవచ్చు అని అర్థమవుతుంది. ఎంతో శక్తివంతంగా ఈ సత్యం 5:17లో చొప్పించబడుతంది. NEB 5:17ను యిలా తర్జుమా చేసింది, "క్రీస్తుతో ఐక్యపరచబడిన ఎవరికైనా, నూతన ప్రపంచం ఉంది." ఇంకొక అనువాదంలో RSVలో క్రీస్తుతో ఐక్యపరచబడిన అని అర్థంవస్తుంది. "అతడు ఒక నూతన సృష్టి" అని గ్రీకు మూలార్థన్ని బట్టి చూచినట్లయితే దాని అర్థం యింకా సన్నిహితంగా ఉంటుంది. క్రైస్తవుడు లోకమును నూతన దృక్పథంతో చూస్తున్నాడు గనుక అది అతనికి "ఒక నూతన ప్రపంచం." కొంతకాలం క్రితం ఎంతో గొప్పగావున్న విలువలు యిప్పుడు వాటి విలువను కోల్పోతూ అధోస్థాయికి పడిపోతున్నాయి. గతంలో విలువలేని విషయాలు ఈ రోజున గొప్ప విలువలను సంతరించుకుంటున్నాయి. సిలువలో నిస్సహాయంగా మరణించిన వ్యక్తి కథకు విభిన్నంగా పరిస్థితులు తయారయ్యాయి. ఆయన కథకు నేనెంతో విలువనిస్తున్నాను కాబట్టి "యిప్పటినుండి" ప్రతి పరిచర్యను నేను దేవుని స్థాయిలో విలువ కడతాను.

పౌలుకు క్రీస్తులోవున్న క్రొత్త "దృక్పథం" ఈ దినాల్లో సంఘ జీవితంలో అనేక యిబ్బందులకు ఆస్కారమవుతుంది. మనం ప్రారంభిస్తున్న పరిచర్యల్లో ఏది మేలుకరంగా ఉందో తెలుసుకోడానికి అసలు మన కార్యక్రమాలు రాను రాను పౌలు యొక్క విమర్శకులు ఊహించినట్లుగా మానవతావాదం పై ఆధారపడియున్నాయా లేదా సిలువయొక్క "నూతన

ప్రపంచం” పై ఆధారపడియున్నాయా అని బేరీజువేసి చూసుకోవాలి, అలాచేయడంవల్ల ఏది విజయవంతమైన పరిచర్య అనే సంగతి నిర్ధారించబడుతుంది కదా? “మానవత దృష్టితో” చూడ్డంవల్ల పౌలు ఎంతో సమయాన్ని అనావసరమైన “ఫలితాలు లేని” పరిచర్యలలో “వృథా” చేశాడు. ఏదో మానసిక ప్రవృత్తినిబట్టి ఏదో అంకెలు సంకెలు వేసుకుంటూ ఆటల్లో గనుక “స్కోర్ మార్కులు” వేసుకునే విధానం ద్వారా మన విజయాలను బేరీజు వేసుకోవడం ఏం భాగుంటుందో చెప్పండి? “ఆధునిక ప్రపంచ” విధానాన్ని బట్టి గనుకైతే విజయమనేదాన్ని ఏదో బళ్ళో వేసే మార్కుల్లాగనే లేదా కంపనీల లాభనష్టాలు గమించుకునే విధానంలా చేయడం ద్వారా మనం బేరీజువేసుకోలేము సుమా.

ఈ “నూతన దృక్పథం” అనేక కార్యక్రమాలు ప్రసిద్ధిలోకి పదిమందిలోకి తీసుకొని రాలేమన్న వాస్తవాన్ని నేను ముందే గ్రహించాను. ఫలితాలు కూడా శూన్యంగా కనిపించినప్పుడు, అదికూడ ఎంతో కష్టంగా చేయవలసివస్తుంది. యితరుల సేవ నిమిత్తం తమ్మును తాము అప్పగించుకొన్నవారు దీన్నంతా చేయగలరు. ఏదో పరాయివాళ్ళూ అనవసరంగా సేవలు చేసేవాళ్ళూ ఎంత మంది మిషనెరీలను నేను చూచాను. వారు కొన్ని రకాల ప్రజల మధ్య సంవత్సరాలకొద్దీ బహు శ్రమతో కూడిన సేవ చేశారు కాని ఫలితాలు శూన్యం. ఎందుచేతనంటే ఆ ప్రజలు తమ తమ స్థానిక అలవాట్లు వారి పొరుగువారి కట్టు బొట్లకు ఆకర్షించబడి సంఘాన్ని సంఘసేవకు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ సేవలో ఉన్న అనేకులకు పదిమందికి తెలుపుకోడానికి వారికే ఫలితాలు లేవు. వాళ్ళెప్పుడూ “మానవతా దృక్పథం” మీదే ఆధారపడినారు కాబట్టి వారి సేవ ఫలించలేదు.

## ఇది ఎవరి పరిచర్య? (5:18-21)

మనలోవున్న అహం అనేది “మనుష్యుల విధానంలో” మనం జీవించడానికి మనల్ని ప్రోత్సహిస్తుంది. మనమేదో సాధించగల్గి పదిమందిలో మనకేదో పేరు ప్రతిష్ఠలు రావాలంటూ పనిచేస్తాం. భాగా ఫలభరితమైన నమ్మకమైన సేవా కార్యక్రమాలను మనం వెనక్కినెట్టి వేస్తాం. వాటివల్ల ఫలితాలు శూన్యం అంటూ భావిస్తాం. ఏదో ఒక “గొప్ప” పేరు ప్రతిష్ఠలుగల సంఘానికి కాపరిగా ఉండాలంటూ కోరుకుంటాం. ఈ కోరిక మన అహాన్ని మరీమరీ రేపుతుంది. ఇలా పరిచర్యచేస్తూ వెళుతుంటే రానురాను మనం అహంలో చిక్కుకొన్నప్పుడు, ఇది ఎవరి సేవ? అంటూ పొంగి పోవడం జరుగుతుంది.

పౌలు 5:18, 19లో ఈ ప్రశ్నకు జవాబు చెబుతున్నాడు. “ఇదంతా దేవుని ద్వారానే” అనే మాట అన్న వాస్తవం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. 5:14లో చెప్పినట్టే 18, 19లో కూడ “ఇది దేవునినుండి” అన్న విషయం సంక్షిప్తంగా చెప్పబడింది. ఈ రెండు సమాంతర రేఖల్లో ఎంతో భావగర్భితంగా ఇలా చెప్పబడ్డాయి, “దేవుడు మనలను క్రీస్తు ద్వారా తనతో (5:18) క్రీస్తులో సమాధాన పర్చుకున్నాడు” అని చెప్పబడుతుంది (5:19). ఇదంతా కేవలం దేవుడు తాను తీసుకున్న స్వంత శ్రద్ధవలననే జరిగింది అన్న కథను వ్యక్తం చేస్తుంది. ఆయనతో పునరుద్ధరింపబడడానికంటూ మనం చేయగలిగిందేమి లేదు.

సిలువ కథను పౌలు చెప్పినపుడెల్లా దేవుడేమి చేశాడో అని చెప్పడానికే ఆ చిహ్నం వాడి నాడని అర్థమవుతుంది, దీన్ని ఎప్పుడో ఒక్కసారి మాత్రమే పౌలు వాడినాడు. సిలువ దగ్గర దేవుడు మనలను “సమాధానపరచుకొన్నాడు.” ఎంతో కాలపు ఎడబాటు తర్వాత దేవుడు

శాంతి సమాధానాలను అనుగ్రహించాడు అని దీని భావం (పోల్చు 1 కొరింథీయులకు 7:11). ఇక్కడ హెబ్రీ పదం షాలేమ్ *shalom,* అనగా దారిలో వీధుల్లో యితరులను సంబోధించడానికి గౌరవార్థంగా వాడే పదమది. ఇక్కడ "సమాధానం" అనేదానికి వ్యతిరేకత లేమికంటె అధికమైన అర్థం ఉంది. ఇది ఐక్యతకూ స్నేహ సేవా భ్రాతృత్వానికి గుర్తుగా ఉంది. మనమీద మనం ఆధారపడి సాధించలేనిది దేవుడు క్రీస్తు ద్వారా చేశాడు అని అర్థం: ఆయన మనలను షాలేమ్‌నకు పునరుద్ధరించాడు. ఆయన "మీకును శాంతి సమాధానములు" కలుగును గాక అన్నదానికి మనలను సన్నిహితులుగా చేశాడు. పౌలు రోమీయులకు 5:1లో, "యేసు క్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందుము" అని పౌలు చెప్పిన అర్థమిస్తుంది. ఆయనతో కొంత కాలం "శత్రువులుగా" ఉన్న తర్వాత "ఆయన కుమారుని మరణం ద్వారా సమాధానపరచబడినాము" (5:10). అంటే గతంలో చెప్పిన దానికిది సమభావంతోవుందని చెప్పవచ్చు (5:14): "అందరికొరకు ఒకడు మృతిపొందెను" అనే వాస్తవం మనదికాదు, అది దేవుని కథ.

ఈ కథను యితరులెలా తెలుసుకుంటారు? 5:18–20లో ప్రతిసారి "దేవుడు మనతో సమాధానపడ్డాడు" అనే మాట పౌలు సంక్షిప్తపర్చుచున్నాడు. అంతేకాదు ఈ కథను ప్రచురపరచుకోడానికి ఎవరిని ఎన్నుకున్నాడో అన్న విషయాన్ని కూడ వ్యక్తం చేస్తున్నాడు. దేవుడే మనలను సమాధాన పరచుటకొంటె, మనం "సమాధానపరచు పరిచర్యను" చేపట్టుదాం (5:18). 5:18 ప్రకారం చూస్తే అది మనకొక *బహుమానంగా* యివ్వబడింది ("ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను"). ఇక 5:19 ప్రకారం చూస్తే, అది మన "నమ్మకం." మనం యిష్టం వచ్చినట్టు చేయుటకు, ఇది మన పరచర్య కాదు. ఈ కార్యక్రమాలు మన కార్యక్రమాలు కాదు. చట్టబద్ధమైన కార్యక్రమాలు ఒక దానితో ఒకటి పోటిపడవు. అంతకంటే ముఖ్యమైన విషయమేమంటే, ఏ నిజమైన పరచర్య అయినా "సమాధానపరచు పరిచర్యయే."

ఆధునిక పరిచర్యలకు దారితెన్నులు (లేదా) వివరణాత్మక పద్ధతులు లేనందున ఎన్నో పరిచర్యలు ఈ రోజుల్లో విఫలమవుతున్నాయి. పౌలుకైతే యిలాంటి అపోహలు, అనుమానాలు ఏవిలేవు. "సమాధాన పరచు" అతని పరిచర్యకు అలాంటి వివరణాత్మక నిర్వచనాలకు కొదువలేదు. అతని సేవంతా షాలేము (*shalom*) లేక దేవునికి మానవునికి మధ్య సమాధాన పరచుటయే (5:20). ఆయన క్రీస్తుకు "రాయబారి." ఇక్కడ "రాయబారి" అనే పదం వాడడమంటే అంతకంటే భావంతో కూడుకున్న చక్కని పదం "సేవకేమి" లేదు (అంటే "బానిస," 4:5; "సేవకుడు," అనే పదాలు దీనితో సరికావు సుమా 6:4). మన దినాలలోవలే పౌలు దినాల్లో రాయబారులు అనేవారు అధికార పక్షంగా మాట్లాడడానికి పూర్తి అర్హతలు కలిగియున్నారు. పౌలు ఎవరితో మాట్లాడినప్పటికి ఆ మాటలు తన సార్వభౌమాధికారం గలవాని కోసమే మాట్లాడినానంటున్నాడు. అతను సమాధానంకోసం శ్రమపడియుంటే అతని వెనుక చక్రవర్తి సమస్త అధికారంతో నిలువబడియున్నాడు. దేవుని సమాధానమును పొందండి అంటూ పౌలు అంటుంటే అతని ద్వారా సేవచేయించుకుంటున్నట్లు, దేవుడే ప్రజలను అర్థిస్తున్నట్లు అర్థమవుతుంది.

## ముగింపు

సంఘ పరిచర్య ఎంతో యిబ్బందికరంగా ప్రశ్నార్థకంగా ఉంటున్న అప్పటి దినాలలో

పౌలు చెప్పిన ఈ మాటలు నేడు కూడ వినాలి. మన కార్యక్రమాలకు తీరుతెన్నులు, వివరణాత్మక పద్ధతులు, ఉద్దేశం, చూడదలచుకొన్నప్పుడు, తన దాసులకు దేవుని "సమాధానపరచు వాక్యం" అప్పగించబడిందన్న అవసరమైన వాస్తవాన్ని ఉపేక్షించకుండునట్లు జాగ్రత్త కలిగియుందుము. "దేవునితో సమాధాన పడండి" అని యితరులకు చెప్పుటకే సంఘం ఉనికి కలిగియుందన్న విషయాన్ని మరచినప్పుడు సంఘం తన మార్గాన్ని తప్పిపోయిందని చెప్పాలి. ఒక "నిజమైన సంఘం" తనకు జీవము నిచ్చిన సామాన్యమైన కథను ప్రతినిత్యం చెప్పడానికి పూనుకొంటుంది: "అందరి కొరకు ఒకడు మృతిపొందెను గనుక అందరు మృతిపొందిరి." ఎప్పటికీ "మానవ దృక్పథంతో" మాట్లాడుతూ పని కలిగి ఉంటే మన ఉనికిని మనం మర్చిపోయినట్టే. నిజానికి, "మానవ దృక్పథమును బట్టి" మనం విజేతలమై ఉంటాం కాని మన మార్గమును తప్పిపోయి ఉన్నాం. ప్రతి యుగములోను యిలా అడుగుటకు పిలుపు వచ్చింది: మన పరిచర్యలు దేవుని "నూతన ప్రపంచపు" విలువలను ప్రతిబింబిస్తుందా?

సూచనలు

[1]Richard John Neuhaus, *Freedom for Ministry* (New York: Harper, 1979), 35. [2]Verner Eller, *Outward Bound* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans, 1930), 47.